# Dhanurmasa Puja
# శ్రీ గోదాదేవి హారతి

హారతిత్తు మిదే అమ్మా శ్రీ గోదా

సరస మృదుల ఘన చరణములకు నేడు ॥హా॥

శౌరికీయుగ జేర్చు పుమాలా

నరగ ముడిచిశిగ - స్వామికిడితివహా ॥హా॥

పలుకు పలుకునా వలిపె పుప్పడులు

చెలువగు తేనె లొలుకు నట్లుగ

బాలశ్రీ తిరుప్పావు పాడి హళిని గూర్చితివారంగనికి ॥హా॥

కలికి సీతాహృత్కమలమున నిలచి

చిలికితివి గద నీ విలసితి కరుణను

హేలాపురి గోపాలుని గూడి హేలామాత్రన పాలింతువు గదా ॥హా॥

## సురట - ఆట

మా శ్యామసుందర జయమంగళం శుభ మంగళం

వాసవామర పుంగవులు కడు, గాసినొంది నినున్

నుతింపగ, వాసి ముల్లోకములు గొలచిన

భాసమాన చరణములకు ॥మా శ్యామ ॥

వారినిధి బంధించి వానర వీరులతో లంకకును జేరి

వైరులగు రాక్షసుల ద్రుంచిన - బాహు బలమునకు

మేర మీరిన శౌర్య మొప్పగ మిగుల చిన్నతనంబునందే

క్రూర శకటాసురు వధించిన - కీర్తికెప్పుడు మంగళమ్ము ॥మా శ్యామ ॥

గురుతరంబగు పర్వతంబును గొడుగువలె పైకెత్తినట్టి
వరద నీదగు కరుణకునువే-మారు మంగళము
దురిత వృత్తాసురుని బట్టి -గిరిగిరామని త్రిప్పి వెలగ
తరువుపై విసిరేయు కుంచిత - చరణములకు మంగళమ్ము ॥మా శ్యామ ॥

అరుల నిరసనమును నొనర్చుచు -శౌరిదేవర వారిచేతను
కరము మెరసెడి ఆయుధమునకు కలుగు మంగళము
సురుచిరంబగు నీ పరాక్రమ గరిమ బొగడుచు పురుషార్థము
కొరత దీర లభించుటకునై కుతుకములరగ వచ్చినాము. ॥మా శ్యామ ॥

బంధువులచే చాల కాలము బహుళ కష్టము లందినాము
సందడులు విడి వారె యిప్పుడు సమ్మతించిరి వేగరమ్మా
మందహాస వదనారవిందమున మము గటాక్షించిన
అద్వితీయంబైన మావ్రత మానందముగా ఫలించును ॥మా శ్యామ ॥

## తిరుప్పావై ఫలశ్రుతి

తిరునాడి పూర్వరత్తిల్ శెగత్తుదిత్తాళ్ వాళియే
తిరుప్పావై ముప్పదుమ్ శెప్పినాళ్ వాళియే
పెరియాళ్వార్ పెత్తెడుత్త పెణ్ణిళ్ళైవాళియే
పెరుమ్బూదూర్ మామునిక్కు పిన్నానాళ్ వాళియే
ఒరుమాల్ నార్పత్తుమూన్రుర్త్తెత్తాళ్ వాళియే
ఉయర రజ్గర్కేకణ్ణియుగన్ధళిత్తాన్ వాళియే
మరువారం తిరువల్లి వళనాడి వాళియే

వణ్పుదువై నగర్ కోదైమలర్ప్పదఙ్గళ్ వాళియే

# మానస పూజ

1. శ్రీరామ జయరామ ! శ్రీకర శృంగార రామ !
మారామ రఘురామ ! మానస పూజలను గొనుమ ॥శ్రీ॥

2. అఖిలావర మునినాయక ! ఆవాహన మిదిగో నీకు
అఖిల లోకరక్షక ! సింహాసనంబిదిగో నీకు ॥శ్రీ॥

3. పాతక సంహార నీదు ! పాదములకు పాద్యమిదిగో
అంతరాత్మ అమరవంద్య ! హస్తములకు అర్ఘ్యమిదిగో ॥శ్రీ॥

4. ఆది మధ్యాంత రహిత ! ఆచమనంబిదిగో నీకు
మధుసూదన మదన జనక ! మధుపర్కంబిదిగో నీకు ॥శ్రీ॥

5. సతత దీన మందారా ! స్నానజలంబిదిగో నీకు
వ్రతఫల సంధాన శీల ! వస్త్ర యుగ్మమిదిగో నీకు ॥శ్రీ॥

6. యతి మునీంద్ర వినుతదేవ ! యజ్ఞోపవీత మిదిగో
చతురానన జనకదేవ ! చందనంబిదిగో నీకు ॥శ్రీ॥

7. పూతచరిత పురుషోత్తమ ! పుష్పధామమిదిగో నీకు
అతి దయకర పతితపావన ! అగరు ధూపమిదిగో నీకు ॥శ్రీ॥

8. కరుణాకర సుగుణధామ ! కర్పూర దీపమిదిగో
నర మృగావతార ధీర ! నైవేద్యంబిదిగో నీకు ॥శ్రీ॥

9. దారుణ దారిద్ర్య హరణ ! తాంబూలంబిదిగో నీకు
నీరజ నయనా రమేశ ! నీరాజనంబిదిగో నీకు ॥శ్రీ॥

10. జలజాతనయన రామ ! ఛత్రంబు యిదిగో నీకు
జానకి హృదాయాలవాల! చామరంబిదిగో నీకు ॥శ్రీ॥

11. నారద గానవిలోల ! నాట్యంబు యిదిగో నీకు
గోవర్ధనోద్ధార ! గీతంబు యిదిగో నీకు ॥శ్రీ॥

12. మారకోటి సుందరాంగ ! మంత్రపుష్పమిదిగో నీకు
పరమపురుష రామచంద్ర ! ప్రదక్షణంబిదిగో నీకు ॥శ్రీ॥

13. శ్యామసుందర షోడశోపచారములను స్వీకరించి
కామేశ్వరదానవరద ! కరుణతో కైవల్యమిమ్ము ॥శ్రీ॥

# ధనుర్మాసము - పాట

1. వచ్చేనమ్మా ధనుర్మాసము ! ఇచ్చేనమ్మా మోక్షప్రదము ॥వ॥

2. పూర్వమెందరో ఈ వ్రతం చేసి ! తరించినారని కథలున్నవిగా
మనమందరమును ఆచరించి ! తరించిపోదము వేగము రండి ॥వ॥

3. ఓపికతో వేకువనే లేచి ! ప్రాతః కాల స్నానము చేసి
పొంగలి పాయసాన్నములతో దండిగ నివేదన లీయవలెను ॥వ॥

4. విష్ణుచిత్తుడను మహాభక్తుడు ! మాలా కైంకర్యంబును చేయ
తులసి నాటుటకు ధరణి త్రవ్వగ ! అందాలపట్టి అందున దొరికెను ॥వ॥

5. నారాయణుని మాయచేత ! లభించినట్టి ముద్దుపాపను
గోదాదేవని నామంబిడి ! అల్లారుముద్దుగా పెంచెనాతడు ॥వ॥

6. క్రమముగ వయస్సు పెరిగినకొలది ! నారాయణునే తలచుచున్నది
నారద సందేశంబాలకించి ! విష్ణునే భర్తగాకోరె చిన్నది ॥వ॥

7. తండ్రి మాలలు తాను ధరించి ! తన్మయురాలై సంతసమందె
తనివితీరగా నారాయణునే ! తలచుచున్నది గోదాదేవి
॥వ॥

8. అతనికి తెలిసెను సమాచారము ! అపచారమని విష్ణునివేడెను
స్వప్నమునందున వటపత్రశాయి! అదే మాల తన ప్రియమని తెలిపెను ॥వ॥

9. లక్షణంబుగ నమ్మిన దేవుని ! పరిణయమాడి సుఖముగ నుండె
ఆ దేవతయే ఆండాళంబై ! ధనుర్మాసమై భువి వెలసినది ॥వ॥

హరి ఓం । కృష్ణానందముకుందమురారే వామన మాధవ గోవిందా!
శ్రీధర కేశవ రాఘువ విష్ణు శ్రీనారాయణ చిద్రూప హరి ఓం॥

అనంతశయన ఆదిశేష శ్రీనివాసా వెంకటేశా
రఘుకుల తిలకా దశరథతనయా సీతాపతే శ్రీరామచంద్ర
వేణువిలోల విజయగోపాల గోవర్ధనధర గోకులబాలా
పండరినాథా పాండురంగా జయహరివిఠల జయసాయివిఠల ॥అనంత॥

రామరామ సీతారామ మేఘశ్యామ మంగళధామ
మేఘశ్యామ మంగళ ధామ రఘురామ రాజలరామ
పావనరామ పాపవిరామ జానకిరామ జయరామ
రవికులసోమ రణకుల ధావ శివసుతరామ శ్రీరామ ॥రామ॥

| | |
|---|---|
| ఓం ఆపద్భాంధవ నారాయణా | ఓం అనాధ రక్షక సదాశివా |
| ఓం దీనబంధో నారాయణా | ఓం దీననాధ సదాశివా |
| ఓం పతితపావన నారాయణా | ఓం పతితోద్దారా సదాశివా |
| ఓం హరిఓం హరిఓం నారాయణా | ఓం హరఓం హరఓం సదాశివ |
| ఓం వైకుంఠవాసా నారాయణా | ఓం కైలాసవాసా సదాశివా |
| ఓం చక్రధారీ నారాయణా | ఓం త్రిశూలధారీ సదాశివా |
| ఓం గరుడవాహనా నారాయణా | ఓం నందివాహనా సదాశివా |
| ఓం పన్నగశయనా నారాయణా | ఓం పన్నగభూషణ సదాశివా |
| ఓం పాహిమామ్ నారాయణా | ఓం పాహిమామ్ సదాశివ |
| ఓం రక్షమామ్ నారాయణా | ఓం రక్షమామ్ సదాశివా. |

శ్రీనివాసావెంకటేశా! బాలాజీ గోవింద సాయిశా

పరమదయాళో తిరుమలవాసా ! పద్మలక్ష్మివల్లభ ఈశా
పుండరికాక్షా పాపవినాశా ॥శ్రీ॥

శ్రీనివాసా గోవిందా శ్రీవెంకటేశా గోవిందా
పురాణపురుషా గోవిందా పుండరీకాక్ష గోవిందా
దశవిధరూపా గోవిందా కృష్ణా రామా గోవిందా
కృష్ణారామా గోవిందా రామకృష్ణా గోవిందా ॥శ్రీ॥

హరిహర స్మరణకరో – హరిచరణ కమల ధ్యానకరో
మురళీమాధవ సేవకరో – మురహరిగిరిధారి భజనకరో ॥హ॥

స్మితస్మిత సుందర ముఖారవిందా
నాచ్ నందలాలా నందలాల (3)